క్లుప్తంగా

డిప్యూటీ ఈఓగా కుమార్



బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ ఈఓ కుమార్

సీతంపేట: ఐటీడీఏ డిప్యూటీ ఈఓగా కేఆర్‌పీ కుమార్ నియమితుల య్యారు. ఈ మేరకు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం ఐటీడీఏ పరిధి ఉసిరిమిల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా పని చేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఇంతవరకు ఈ పోస్టులో మల్లి ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం పి.నారాయుడు అదనపు బాధ్యతలు నిర్వహించారు.

విద్యుత్ వైర్లు తగిలి ఆవు మృతి



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన పాడి ఆవు

భామిని: స్థానికంగా ఉన్న దామోదర ఆనంద రావుకు చెందిన పశువుల పాకలో పాడి ఆవు విద్యుత్ షాక్‌కు గురై సోమవారం రాత్రి మృతి చెందింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీ డన ప్రభావంతో వీచిన ఈదురు గాలులకు విద్యుత్ వైర్లు ఆవుకు తగిలి మృత్యువాత పడి నట్టు ఆనందరావు తెలిపాడు. గతంలో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్న విషయాన్ని గతం లో విద్యుత్ శాఖకు తెలియజేసినా పట్టించు కోలేదని పలువురు ఆరోపిస్తున్నారు.

మళ్లీ ముసురుకుంది..

పాలకొండ రూరల్ : బంగాళాఖాతంలో ఏర్ప డిన అల్పపీడన ప్రభావంతో మళ్లీ ముసురు కుంది. సంబంధిత శాఖ అధికారుల సూచన లతో పొలాల్లో ఉన్న ధాన్యం నిల్వలను రక్షిం చుకునే పనిలో రైతులు పడ్డారు. సోమవారం రాత్రి నుంచి మండల వ్యాప్తంగా మోస్తరు వర్షం కురుస్తూనే ఉంది. దీని ప్రభావం క్రిస్మస్ వేడుకలు, వ్యాపార వర్గాలపై పడింది. ముఖ్యంగా వస్త్ర, ఇతర వ్యాపారాలు వినియో గదారుల్లేక బోసిపోయాయి. ఇదిలా ఉంటే మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు ఆందోళన చెందుతు న్నారు.

పేదలకు వస్త్రాల పంపిణీ



పేదలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న కీర్తన ఫౌండేషన్ నిర్వహకులు

పాలకొండ రూరల్: కరుణామయుడు క్రీస్తు జననం సర్వమానవళి రక్షణ కోసం జరిగిందని బైబిల్ బోధకులు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో ప్రత్యేక ర్యాలీ చేపట్టారు. ఈ క్రమంలో కొండవీధిలో కీర్తన ఫౌండేషన్ నేతృ త్వంలో బత్తిన మోహనరావు పేదలకు, వృద్ధు లకు వస్త్రాలు పంపిణీ చేసారు.

వర్షంలోనే వాహన తనిఖీలు



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై నరసింహమూర్తి

సాలూరు రూరల్: మండలంలోని మామిడిపల్లి గ్రామంలో రూరల్ పోలీసులు మంగళవారం వర్షంలోనే వాహనాలు తనిఖీ చేశారు. ఈ సం దర్భంగా ఎస్సై నరసింహమూర్తి మాట్లా డుతూ గతంలో బకాయి ఉన్న వాహనదారుల దగ్గర నుంచి ఫైన్లు వసూలు చేయడంతో పాటు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తు న్నామన్నారు.

28 నుంచి ఏపీజీవీబీ లావాదేవీలకు అంతరాయం

సాలూరు: ఈ నెల 28 నుంచి 31 వరకు సాంకే తిక సమస్యల కారణంగా ఏపీజీవీబీ (ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు) లావాదేవీలకు అంతరాయం కలుగుతుందని పాచిపెంట బ్యాంకు మేనేజర్ అంబటి సునీల్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం పాచిపెంటలో ఆయన మాట్లాడుతూ, ఏపీజీవీబీ లావాదేవిల న్నీ ఆన్‌లైన్ (యుపీఐ బ్యాంకింగ్, ఏటీఎం, సీఎస్‌పీ) అందుబాటులో ఉండకపోవచ్చని తెలిపారు. ఖాతాదారులు ఈ విషయాన్ని గమ నించి, సిబ్బందికి సహకరించాలని కోరారు.

తుపానుతో అపరాల పంటలకు నష్టం

సాలూరు రూరల్: కొద్ది రోజులుగా తుఫాన్ కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఆరుతడి పంటలుగా వేస్తున్న అప రాలుకు తీరని నష్టం వాటిల్లుతుందని రైతులు వాపోతున్నారు. ఉలవ, పెసర, మినుము పం టలు పూర్తిగా దెబ్బతింటున్నాయని చెబుతు న్నారు. ముఖ్యంగా గిరిజన రైతులు ఖరీఫ్ సీజన్ పూర్తి కాగానే అపరాలు వేస్తారు. ఈ ఏడాది మండంలో అపరాలు వేసిన రైతులు మాట్లాడుతూ ఇలాగే వర్షాలు కురిస్తే పూర్తిగా నష్టపోవాల్సి వస్తుందని భయాందోళన చెందు తున్నారు. చేతికి అందివచ్చిన పంటలు పాడైపోతున్నాయని వాపోతున్నారు.



27న విద్యుత్ చార్జీల పెంపుపై పోరుబాట

విద్యుత్ చార్జీల పెంపుపై వైఎస్సార్‌సీపీ ఈ నెల 27న చేపట్టనున్న పోరుబాట విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ పిలుపునిచ్చారు. పోరుబాటకు సంబం ధించిన పోస్టర్లను ఆయన మంగళవారం పాలకొండలో ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సామాన్యులపై విద్యుత్ చార్జీల భారం మోపుతోందన్నారు. రూ.వేల కోట్లు భారం మోపిందని అన్నారు. ఈ నెల 27న భారీ ర్యాలీ నిర్వహించి విద్యుత్ శాఖాధికారులకు వినతిపత్రం అందజే స్తామని తెలిపారు. పార్టీ శ్రేణులు, ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. పార్టీ మండల కన్వీనర్ కనపాక సూర్యప్రకాశరావు, మండల నాయకులు పాల్గొన్నారు. – పాలకొండ



'పెసా'పై అవగాహన అవసరం

పెసా (పంచాయతీరాజ్ ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్ ఏజెన్సీస్) చట్టంపై అవగాహన పెంపొందించుకోవాలని డీఎల్‌పీఓ రాంప్రసాద్ అన్నారు. సీతంపేట గ్రామ సచి వాలయంలో పెసా దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1996 డిసెంబర్ 24న సాంప్రదాయ గ్రామసభల ద్వారా షెడ్యూల్డ్ ప్రాంతాలుగా పిలవబడే గిరిజన ప్రాంతాల్లో నివసించే ప్రజలకు స్వయం పాలన నిర్ధారించడానికి ఈ చట్టం రూపొందించబడిందన్నారు. కార్యక్రమంలో సర్పం చ్ ఎ.కళావతి, ఎంపీడీఓ గీతాంజలి, సీఎస్‌డీటీ మధు, ఆర్‌ఐ వెంకటేష్, గ్రామ కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. – సీతంపేట



హెల్మెట్‌ధారణ తప్పనిసరి

ద్విచక్ర వాహన చోదకులు విధిగా హెల్మెట్‌ను ధరిం చాలని ఎస్‌ఐ వై.అమ్మన్నరావు సూచించారు. మెయిన్‌రో డ్డులో వాహనదారులకు మంగళవారం అవగాహన కల్పిం చారు. రోడ్డు ప్రమాదాల్లో తలకు బలమైన గాయాలవడంతోనే ద్విచక్ర వాహన చోదకులు ఎక్కువగా మరణిస్తున్నారన్నారు. హెల్మెట్‌ను ధరించడం వల్ల ప్రాణాలు రక్షించుకోవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, లేకపోతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలను ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. సీతంపేట



పాలకొండ రూరల్: చరిత్రకు నిదర్శనం.. ఊర్థ్వమాత ఆలయం



వీరఘట్టం: విద్యుత్ దీపాలతో ముస్తాబైన ఆర్‌సీఎం చర్చి

ఆధ్యాత్మిక నిలయాలు...
క్రీస్తు ఆలయాలు



పాలకొండ రూరల్: కస్పావీధిలో యువత సిద్ధం చేస్తున్న క్రీస్తు జన్మవృత్తాంతం తెలిపే క్రిబ్

- శతాబ్దాల చరిత్ర కలిగిన దేవాలయాలు
- నేటికీ చెక్కు చెదరని వైనం

పాలకొండ రూరల్: పాలకొండ పట్టణంలోని పలు చర్చిలు వందేళ్లకు పైగా క్రీస్తు సందేశాన్ని చాటుతున్నాయి. క్రీస్తు బోధనలు నేటికీ మానవాళికి మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయి. శతాబ్దాలు చరిత్ర కలిగిన చర్చిలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా పరి ఢవిల్లుతున్నాయి. పవిత్ర క్రిస్మస్ పర్వదినాన్ని పుర స్కరించుకుని అతి పురాతనమైన చర్చిలు ప్రత్యేక ప్రార్థనలకు ముస్తాబయ్యాయి.

156 సంవత్సరాలకు పైబడిన చరిత్రకు నిలు వుటద్దంగా నిలుస్తుంది డివిజన్ కేంద్రం పాలకొం డలోని ఆర్‌సీఎం ఊర్థ్వమాత ప్రార్థనా మందిరం. ఈ ప్రాంతానికి సంబంధించి తొలి విచారణ మం దిరం ఇదే అని ప్రతీతి. రాతి కట్టడంతో ఉన్న ఈ ఆలయం కాలగమనంలో సరికొత్త రూపురేఖలు సం తరించుకొని ఈ ఏడాది క్రిస్మస్ వేడుకలకు సిద్ధమైం ది. పట్టణంలో ఉన్న బేతేలు, షారోను, గుడ్‌న్యూస్, ఇమ్మానియేలు చర్చిలతో పాటు పలు వీధి కూడళ్ల వద్ద, మండల పరిధిలో పలు గ్రామాల్లో కారణ జన్ముడు క్రీస్తు జన్మ వృత్తాంతంను బోధపరిచే పశువుల పాకలను తీర్చిదిద్దారు. మండలంలో అన్నవరం, గోపాలపురం, చిన్నమంగళాపురం, వెల గవాడ, ఎల్‌ఎల్.పురం తదితర గ్రామాల్లో గల క్రైస్తవ ప్రార్థనాలయాల్లో క్రిస్మస్ సందడి మొదలైంది.

27న విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ ర్యాలీ



మాజీ డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి

జియ్యమ్మవలస: రాష్ట్రంలో విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ ఈ నెల 27వ తేదీన భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్పశ్రీవాణి ఓ ప్రకటనలో మంగళవారం తెలిపారు. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టే ఈ కార్య క్రమానికి పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఈ కార్య క్రమం జరుగుతుందని, కరెంట్ చార్జీలు తగ్గిం చాలని ఏఈకి గానీ డీఈకి గానీ వినతిపత్రం అం దించనున్నట్లు చెప్పారు.

గరుగుబిల్లి: రాష్ట్రంలో పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా ఈ నెల 27వ తేదీన వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని, పార్టీ శ్రేణులంతా హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ ఉరిటి రామారావు కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో నిత్యావసర సరుకుల ధరలతో పాటు విద్యుత్ చార్జీలు పెంచడం దారు ణమన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్య క్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు, మాజీ ఉపముఖ్యమం త్రి పాముల పుష్పశ్రీవాణిల ఆధ్వర్యంలో జరిగే వైఎస్సార్ సీపీ పోరుబాట కార్యక్రమం కురుపాం నియోజకవర్గ కేంద్రంలో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద జరుగుతుందని, అందరూ తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక



మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గ సభ్యులు

వీరఘట్టం: మండలంలోని పంచాయతీ కార్యద ర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం ఏక గ్రీవంగా జరిగింది. మండల పరిషత్ కార్యాలయం లో జరిగిన ఈ ఎన్నికలో పంచాయతీ కార్యదర్శుల గౌరవ అధ్యక్షుడిగా టి.సుధాకర్, మండల అధ్యక్షు డిగా బంగారుబాబు, కోశాధికారిగా చక్రధరరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గం జాబితాను ఎంపీడీఓ బి.వెంకట రమణకు అందజేశారు. కొత్త సభ్యులకు మిగతా వారు అభినందనలు తెలిపారు.

మెరుగైన సేవలు అందిపుచ్చుకోవాలి

పాలకొండ రూరల్: ఆర్టీసీ ప్రయాణికులకు, విని యోగదారులకు అందిస్తున్న మెరుగైన సేవలు అం దిపుచ్చుకోవాలని డిపో మేనేజర్ పి.వెంకటేశ్వర రావు అన్నారు. తమ సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న కొరియర్, కార్గో పార్సిల్ సర్వీసుల కేంద్రాన్ని మం గళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ వచ్చే నెల 20వ తేదీ వరకు ఆర్టీసీ కార్గో సేవలకు సంబంధించి డోర్ డెలవరీ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. పండగల నేపథ్యంలో ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపించను న్నట్లు తెలిపారు. స్థానిక కాంప్లెక్స్ ప్రాంగణంలో గల 14 దుకాణాలకు టెండర్ల ప్రక్రియ నిర్వహిస్తా మని, ఈ నెల 28న ఈ కార్యక్రమం పార్వతీపురం మన్యం జిల్లా డిపోలో ఉంటుందన్నారు. ఆసక్తి గల వారు స్థానిక డిపోలో సంప్రదించాలని కోరారు. సిబ్బంది ప్రయాణికుల పట్ల గౌరవ పూర్వకంగా మెలగాలని, వారి సూచనలు, సలహాలను అధికా రుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.



కార్గో పార్సిల్ సర్వీసుల కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎం వెంకటేశ్వరరావు

ఈకేవైసీ చేయించుకోవాలి

సీతానగరం: ప్రభుత్వం అమలు చేసిన హౌస్‌హోల్డ్ సర్వే వేగవంతం చేయాలని, సం క్షేమ పథకాలు పొందడానికి ప్రతిఒక్కరూ ఈకేవైసీ చేయించుకోవాలని ఎంపీడీఓ పి. త్రివిక్రమరావు కోరారు. ఈ మేరకు మండ లంలోని కాశీపేటలో పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న ఈ కేవైసీ, హౌస్‌హోల్డ్ సర్వే, గోశాలల నిర్మాణం పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ప్రజలు ఈకేవైసీ చేయించుకోకపోతే ప్రభుత్వం అమలు చేస్తున్న రాయితీలు పొంద డానికి సాంకేతిక పరమైన ఇబ్బందులు ఎదు ర్కోవలసి ఉంటుందన్నారు. నెలరోజులుగా జరుగుతున్న సర్వే కార్యక్రమానికి సహకరిం చాలని కోరారు.

భూ సమస్యల పరిష్కారం రెవెన్యూ సదస్సులతోనే సాధ్యం

మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న భూముల సమస్యలు రెవెన్యూ సదస్సుల ద్వారానే సున్నితంగా పరిష్కరించనున్నట్లు తహసీల్దార్ ఎ.ఉమామహేశ్వ రరావు, ఆర్‌ఐ ఎస్. శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు మం డలంలోని అంటిపేట, వెన్నెల బుచ్చింపేట గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూములకు సంబంధించిన సమస్యలు, రెవెన్యూ పరమైన వివరాలను అగిడితెలుసు కోవాలని కోరారు.

పెసా చట్టంతో గిరిజనులకు రక్షణ



అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ సీతమ్మ

గుమ్మలక్ష్మీపురం: పెసా చట్టంతో గిరిజనులకు రక్షణ కలుగుతుందని సర్పంచ్ తోయక సీతమ్మ అన్నారు. మండలంలోని లుంబేసు గ్రామ సచి వాలయం వద్ద పెసా చట్టంపై ప్రత్యేక అవగాహన కోసం గ్రామసభ మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గిరిజనుల జీవనోపాధుల మెరుగుదల, అటవీ హక్కుల కల్పన, మౌలిక వస తుల అభివృద్ధి తదితర కీలకాంశాల్లో స్వయం పాలన హక్కులు కల్పించేందుకు పెసా చట్టం గ్రామసభలు నిర్వహించడం సంతోషదాయకమ న్నారు. అనంతరం సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ్యులతో చేతులెత్తడం ద్వారా ఉపాధ్యక్ష, కార్యద ర్శులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు మండంగి గౌరమ్మ పాల్గొన్నారు.

ఆస్తుల సమాచారం వెల్లడించడమే 'స్వమిత్వ' లక్ష్యం

గరుగుబిల్లి: గ్రామీణ ప్రాంతాల్లో నివశిస్తున్న వారి ఆస్తుల వివరాలు తెలియజేయడమే స్వమిత్వ యోజన పథకం లక్ష్యమని ఈవోపీఆర్‌డీ ఎల్.గో పాలరావు తెలిపారు. మండలంలోని కొత్తూరు గ్రామంలో పథకంలో భాగంగా మంగళవారం సర్వే నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మెరుగైన సాంకేతికతతో కూడిన సర్వే, మ్యాపింగ్ చేయడం జరుగుతోందన్నారు. సామాజిక, ఆర్థిక సాధికారతను, స్వీయ సాధికారతను ప్రోత్సహిం చేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభిం చడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇల్లు నిర్మించు కున్న వారికి హక్కు పత్రాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయిలో ఐదుగురు సభ్యులను కమిటీగా వేయడం జరిగిందన్నారు. సర్వే పూర్తయిన తర్వాత లబ్ధిదారులకు పత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సర్వేలో కార్యద ర్శులు సీహెచ్‌వీ కూర్మినాయుడు తదితరులు పాల్గొ న్నారు.



కొత్తూరు గ్రామ మ్యాపును పరిశీలిస్తున్న ఈవోపీఆర్‌డీ గోపాలరావు

రిజర్వాయర్‌లోకి చేపపిల్లల విడుదల



తోటపల్లి రిజర్వాయర్‌లోకి చేపపిల్లలు విడిచిపెడుతున్న నాయకులు, అధికారులు

గరుగుబిల్లి: మండల పరిధిలోని తోటపల్లి రిజర్వా యర్‌లోకి 4 లక్షల చేపపిల్లలు(ఫింగర్‌ల లింగ్స్) మంగళవారం విడుదల చేశారు. రిజర్వాయర్ చైర్‌ప ర్సన్ పి.విజయరమణి మాట్లాడుతూ మత్స్యకా రులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నాయని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో చేపల పెంపకంపై దృష్టి సారించడం జరుగుతోందని మత్స్య శాఖ జిల్లా అధికారి వి.తిరుపతయ్య అన్నారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద పథకంలో భాగంగా మొదటి విడత కింద అక్టోబరు 24వ తేదీన 6 లక్షల చేపపిల్లలను రిజర్వాయర్‌లోకి విడిచిపెట్టడం జరి గిందన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో తోటపల్లి ప్రాజెక్టు డీఈఈ పి.రఘునాధనాయుడు, ఏఈ కిశో ర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరక దొరికితే పండగే

- పస్తులుంటున్న పశువులు
- ఎండుగడ్డికి తీవ్ర కొరత
- పశుగ్రాసం కోసం రైతుల అవస్థలు

బలిజిపేట:

'పాడి-పంట' జనజీవనంలో విడదీయరాని అనుబంధంతో కలిసిపోయాయి. వ్యవసాయ రం గంలో ఆధునికత పెరగడంతో పాడి పశువులకు గ్రాసం(ఎండుగడ్డి) దొరకని పరిస్థితులు ఎదురవు తున్నాయి. యంత్రపరికరాల వినియోగంతో పశు గ్రాసానికి నానా అవస్థలు పడాల్సి వస్తోంది. సాధారణంగా వ్యవసాయం చేసే రైతులకు పాడి సంపద కూడా తోడై ఉంటుంది. వ్యవసాయంలో దుక్కుల నుంచి పంట కోతలు, ధాన్యం రవాణా తదితర పనులను గతంలో ఎక్కువగా పశువుల తోనే చేసేవారు. వాటికి తోడు పాల ఉత్పత్తికి పాడి పశువులను పెంచుకునేవారు. అందుకు పశుగ్రాసం ఎక్కువగా అవసరం ఉండేది. కాలక్రమేణా సాంకే తిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న క్రమంలో వ్యవసాయంలో పశువుల అవసరం క్రమేపీ తగ్గుతూ వస్తోంది. అయితే పాలఉత్పత్తులకు మాత్రం పశువుల అవసరం ఉండడం వల్ల చాలామంది రైతులు పాడి పశువులను పెంచుకుం టున్నారు. వారికి పశుగ్రాసం కొరత ఎక్కువగా కనిపిస్తోంది.



నాటుబళ్లతో తోలుకుంటున్న ఎండుగడ్డి

• ఎండుగడ్డికి డిమాండ్

ఆధునిక వ్యవసాయ విధానాల్లో భాగంగా నాట్ల నుంచి కోతల వరకూ యంత్రాలను ఉపయో గిస్తున్న తరుణంలో పశుగ్రాసంగా ఎక్కువగా వినియోగించే ఎండుగడ్డికి తీవ్ర కొరత ఏర్పడుతోం ది. పండిన పంటను కూలీల సాయంతో కోత కోయించి వాటిని పొలాలలోనే కుప్పలుగా పెట్టు కుని కొంతకాలం అయిన తరువాత రైతులు వారి కళ్లాలకు తీసుకువచ్చి నూర్పు చేసి గడ్డిని కుప్ప లుగా వేసేవారు. దీనివల్ల ఎండుగడ్డికి కొరత ఉం డేది కాదు. పశువులకు మేతగా వేసేవారు. ఎక్కు వగా ఉండే గడ్డిని ఇతరులకు ఉచితంగా ఇచ్చే వారు. అయితే వరికోతలకు యంత్రాలు వినియో గించడం వల్ల ఎండుగడ్డి పరకలు ముక్క,ముక్కలు కావడంతో వాటిని రైతులు పంటపొలాల్లోనే వదిలేసి మంట పెట్టేస్తున్నారు. దీంతో ఎండుగడ్డి కొరత ఏర్పడుతోంది. ఎక్కడైనా కూలీల ద్వారా కోతలు జరిగితే అక్కడికి పాడిరైతులు పరుగులు తీసి గడ్డిని కొనుగోలు చేసి తీసుకు వస్తున్నారు.

తప్పని పరిస్థితుల్లో కొనుగోలు

కూలీల రేట్లు ఎక్కువ. కోత కోసిన చేను తక్కు వగా ఉంటోంది. కొంతవరకు కోసిన రైతులు వినియోగించుకుంటున్నారు. అందువల్ల తప్పనిసరి పరిస్థితులలో దూరాభారమైనా కొనుగోలు చేసి ఎండుగడ్డి తెచ్చుకుంటున్నాం.

– సత్యంనాయుడు, బలిజిపేట

• ఎండుగడ్డికి ప్రత్యామ్నాయం లేదు

ఎండుగడ్డికి ప్రత్యామ్నాయం లేకపోవడంతో ముక్కలైన గడ్డికి కూడా ప్రస్తుతం డిమాండ్ పెరిగిం ది. ఇతర గ్రామాల్లో ఉండే ఉండే గడ్డి కోసం అక్క డికి వెళ్లి కొనుగోలు చేసి రవాణా ఖర్చులు పెట్టు కుని తెచ్చుకుంటున్నారు. ఒక నాటుబండి గడ్డి దూరాన్ని బట్టి కనీసం రూ.1,000 ఉంటోందని రైతులు చెబుతున్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి : డీఎస్పీ



రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ

వీరఘట్టం: సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తం గా ఉండాలని పాలకొండ డీఎస్పీ ఎం.రాంబాబు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళ వారం ఆయన వీరఘట్టం స్టేషన్‌ను సందర్శిం చారు. ముఖ్యంగా సైబర్ మోసాల బారిన పడిన వారు 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. హెల్మెట్ ధారణపై, సైబర్ నేరాలపై ప్రజ లకు అవగాహన కల్పించాలని ఎస్‌ఐ జి.కళాధర్‌కు సూచించారు. అంతకు ముందు స్టేషన్‌లో ఉన్న క్రైమ్ రికార్డులను పరిశీలించారు. ఆయనతో పాటు పాలకొండ సీఐ ఎం.చంద్రమౌళి ఉన్నారు.

శ్రీరంగనాథునికి ధూప్ సేవ

సాలూరు: ధనుర్మాసం నేపథ్యంలో సాలూరు పట్టణంలోని పెద కోమటి రామాలయం లో శ్రీరంగనాథునికి ధూప్‌సేవను మంగళ వారం ఘనంగా నిర్వ హించారు.ఆలయంలో ధూప్‌సేవ తో పాటు లలితాపారాయణం, విష్ణు సహస్ర నామ పారాయణ చేసారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.